పని చేసే ప్రభుత్వానికి మద్దతివ్వండి

- ప్రతిపక్ష పార్టీల మాయమాటలను నమ్మొద్దు
- ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

షాద్‌నగర్ మున్సిపాలిటీ చటాన్‌పల్లిలో ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్

షాద్‌నగర్, అక్టోబర్18 : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం శ్రమిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు పూర్తి స్థాయిలో మద్దతివ్వాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ కోరారు. బుధవారం షాద్‌నగర్ మున్సిపాలిటీలోని చటాన్‌పల్లి గ్రామంలో కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రతిపక్ష పార్టీ నాయకుల మోసపూరిత మాటలను నమ్మి మోసపోవద్దన్నారు. ప్రజల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నదన్నారు. సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓటు వేయాలని అభ్యర్థించాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ ఎంఎస్. నటరాజన్, కౌన్సిలర్లు శ్రీనివాసులు, వెంకట్రాంరెడ్డి, జీటీ శ్రీనివాస్, ప్రతాప్‌రెడ్డి, నాయకులు కందివనం సూర్యప్రకాశ్, అశోక్‌యాదవ్, ప్రభాకర్, పాండురంగారెడ్డి, సుధాకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పథకాలను ఇంటింటికీ తిరిగి ప్రచారం చేయాలి

మొయినాబాద్ : బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికీ తిరిగి ప్రచారం చేయాలని జడ్పీటీసీ కాలె శ్రీకాంత్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు డి మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని అజీజ్‌నగర్, మొయినాబాద్, అమ్డాపూర్, ముర్తుజాగూడలో ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను, ప్రజా సంక్షేమం కోసం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను తిప్పి కొట్టాలని కోరారు. ప్రతి నిత్యం అందుబాటులో ఉండే నాయకుడిని ఎన్నుకుంటే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే యాదయ్యను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు సంధ్య, కరీమాబీమహబూబ్, బూర్గు రవళి, సప్పిడి మాణెమ్మ, కిరణ్, ఎంపీటీసీ సుజాత, ఏఎంసీ వైస్ చైర్మన్ ఎంఏ రవూఫ్, బీఆర్ఎస్ లీగల్ సెల్ మండల అధ్యక్షుడు సురేందర్‌గౌడ్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు జయవంత్, సుధాకర్‌యాదవ్, బాల్‌రాజ్, ప్రధాన కార్యదర్శి నర్సింహ, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ శ్రీహరియాదవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రమేశ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ముజ్జు, మాజీ వైస్ ఎంపీపీ జీఎన్ రాజు, దర్గ రాజు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మొయినాబాద్‌లో ఏర్పాటు చేసిన ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు

డాక్టర్ రవీందర్‌రెడ్డికి జాతీయ పురస్కారం

పురస్కారం అందుకుంటున్న డాక్టర్ సామ రవీందర్‌రెడ్డి

షాద్‌నగర్‌టౌన్, అక్టోబర్ 18: షాద్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎకనామిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సామ రవీందర్‌రెడ్డి జాతీయ పురస్కారం సంఘమిత్ర అవార్డును అందుకున్నారు. ఢిల్లీలోని ఏపీ భవన్‌లో గ్లోబల్ క్రియేటివ్ ఆర్ట్స్ అకాడమీ అమెరికా, అంతర్జాతీయ ఫిలంత్రోఫిక్ సొసైటీ, అంతర్జాతీయ కళావేదిక, మహారాష్ట్ర, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, పాండిచ్చేరి తెలుగు అసోసియేషన్లు, పుడమి సాహితీ వేదిక సంయుక్తంగా బుధవారం నిర్వహించిన తెలుగు కళా దర్బార్ కార్యక్రమంలో న్యూఢిల్లీ ప్రిన్సిపల్ కమిషనర్ ఆఫ్ కస్టమ్స్ రెహమాన్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.

ఉత్సవాల కోసం రూ. 50వేల విరాళం

చేవెళ్లటౌన్, అక్టోబర్ 18: చేవెళ్ల మండల కేంద్రంలోని లక్ష్మీవేంకటేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్న దసరా నవరాత్రి ఉత్సవాల నిర్వహణ కోసం చేవెళ్ల గ్రామానికి చెందిన నరేందర్ రెడ్డి, రమేశ్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, భాను ప్రకాశ్‌ల మిత్ర బృందం రూ. 50వేలను పూజారికి బుధవారం అందజేశారు.

నేడు చేవెళ్లలో ఎన్నికల ప్రచారం

చేవెళ్లటౌన్, అక్టోబర్ 18: మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారాన్ని గురువారం నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. ఉదయం 7 గంటలకు ఎన్నికల ప్రచారం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

పోచమ్మ ఆలయ నిర్మాణానికి శ్రీకారం

పోచమ్మ దేవాలయ నిర్మాణ భూమి పూజా కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు

నందిగామ, అక్టోబర్ 18 : మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయ సమీపంలో నూతనంగా నిర్మించనున్న దేవాలయ నిర్మాణ పనులకు గ్రామస్తులు బుధవారం శ్రీకారం చుట్టారు. గ్రామానికి చెందిన శ్రీనివాస్‌రెడ్డి తమ సొంత పొలంలో వెలసిన పోచమ్మ అమ్మవారికి దేవాలయాన్ని సొంత ఖర్చులతో నిర్మించేందుకు ముందుకువచ్చారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్, సర్పంచ్ వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీలు చంద్రపాల్‌రెడ్డి, కొమ్ము కృష్ణ, పీఏసీఎస్ డైరెక్టర్లు దార సురేశ్, రాంబాబు, వార్డు సభ్యులు ఈశ్వర్, శ్రీనివాస్‌రెడ్డి, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు మేడిపల్లిలో బీఆర్ఎస్ ధూంధాం

యాచారం, అక్టోబర్18: మండలంలోని మేడిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ ధూంధాం కార్యక్రమాన్ని గురువారం సాయంత్రం 7గంటలకు నిర్వహించనున్నట్లు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి పాచ్చ బాషా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి తీగల కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశ్, మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరు కానున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కళాకారుల ఆటాపాట కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమానికి మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అన్ని గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

క్రేన్ కింద పడి కార్మికుడు మృతి

కొత్తూరు, అక్టోబర్ 18: క్రేన్ కింద పడి ఆపరేటర్ మృతి చెందాడు. ఈ ఘటన కొత్తూరు మండల పరిధిలోని వినాయక స్టీల్ పరిశ్రమలో బుధవారం జరిగింది. కొత్తూరు సీఐ శంకర్‌రెడ్డి వివరాల ప్రకారం. కొత్తూరుకు చెందిన నందుపాల్(51) కొత్తూరు నాట్కో చౌరస్తా సమీపంలో ఉన్న వినాయక స్టీల్ పరిశ్రమలో క్రేన్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. బుధవారం తెల్లవారుజామున ప్రమాదవశాత్తు క్రేన్ మిషన్‌లో పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. అతడిని హుటాహుటిన శంషాబాద్‌లోని లిమ్స్ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కొత్తూరు సీఐ శంకర్‌రెడ్డి తెలిపారు.

వైభవంగా దేవీశరన్నవరాత్రుల ఉత్సవాలు

కడ్తాల్, అక్టోబర్ 18 : మండల కేంద్రంతోపాటు మైసిగండి గ్రామంలో దేవీశరన్నవరాత్రుల ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. నవరాత్రుల మహోత్సవాల్లో భాగంగా బుధవారం మైసిగండి గ్రామంలోని శివాలయ రామాలయంలో కొలువైన అమ్మవారు భవానీదేవిగా, కడ్తాల్ గ్రామంలోని సాయిబాబా ఆలయంలోని అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

షాద్‌నగర్‌టౌన్ : షాద్‌నగర్ పట్టణంలో దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా దేవాలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. శివమారుతిగీతా అయ్యప్ప మందిరంలో బుధవారం అమ్మవారు శాకాంబరీదేవిగా, వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో అమ్మవారు ధాన్యలక్ష్మీ దేవి, పెద్ద జానమ్మపేట లక్ష్మీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో అమ్మవారు లలితాత్రిపురాసుందరీదేవి అవతారంలో దర్శనమిచ్చారు.

షాద్‌నగర్‌రూరల్ : ఫరూఖ్‌నగర్ మండలంలోని ఎలికట్ట భవానీమాత ఆలయంలో బుధవారం భక్తులు అమ్మవారికి పూజలు చేశారు. దేవీశరన్నవరాత్రోత్సవాల సందర్భంగా అమ్మవారిని శ్రీమహాలక్ష్మి రూపంలో అలంకరించి మొక్కులు చెల్లించారు. యువగాయకుడు నర్సింహ ఆలపించిన అమ్మవారి భక్తిగేయాలకు భక్తులు పరవశించిపోయారు. అనంతరం వీరశైవుల ఖడ్గాల మధ్య అమ్మవారి పల్లకీసేవను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గురువారం అమ్మవారిని శాకాంబరీదేవిగా అలంకరించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు భవానీశంకర్, మల్లేశ్‌పూజారి తెలిపారు.

శివారెడ్డిపేటకు ఓవరాల్ చాంపియన్‌షిప్

ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్న శివారెడ్డిపేట గురుకుల పాఠశాల విద్యార్థులు

మొయినాబాద్, అక్టోబర్18 : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 9వ జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో వికారాబాద్ జిల్లాలోని శివారెడ్డిపేట పాఠశాలకు ఓవరాల్ చాంపియన్ షిప్ దక్కించుకుంది. మొయినాబాద్ మండల పరిధిలోని చిలుకూరులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో శివారెడ్డిపేటలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులు అన్ని విభాగాల్లో విజేతలుగా నిలువడంతో పాటు ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకుంది. విద్యార్థులను ఫిజికల్ డైరెక్టర్ చందర్‌నాయక్ అభినందించారు.

కళాశాలలో బతుకమ్మ సంబరాలు

మొయినాబాద్, అక్టోబర్ 18 : మండల పరిధిలోని చిలుకూరులో గల అరిస్టాటిల్ పీజీ కళాశాలలో బుధవారం బతుకమ్మను ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయ దుస్తుల్లో మహిళలు బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో ఎస్ఐ రామచంద్రం, ప్రొఫెసర్ డాక్టర్ శేఖర్, అధ్యాపకులు పాల్గొన్నారు.